ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 09.12.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వివిధ అంశాలపై అధికార , విపక్షాల మధ్య వాగ్వివాదాల కారణంగా ఏర్పడ్డ గందరగోళంతో ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.

2. మహిళలకు సాధికారత కల్పించేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. గత పదేళ్లలో 5 కోట్ల నకిలీ రేషన్ కార్డులను గుర్తించి తొలగించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది.

4. తెలంగాణ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ఈ సాయంత్రం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

**PARL-ADJOURN**

వివిధ అంశాలపై చర్చలతో పార్లమెంట్లో గందరగోళం నెలకొనడంతో పార్లమెంటు ఉభయ సభలు ఈరోజు పలుమార్లు వాయిదా పడ్డాయి. ప్రముఖ వ్యాపార సంస్థపై లంచం ఆరోపణలు , అమెరికాకు చెందిన సంస్థతో కాంగ్రెస్ నాయకుల కు ఉన్న సంబంధాలపై ఆరోపణల అంశాల చర్చతో పార్లమెంట్లో గందరగోళం నెలకొంది. దీంతో ఉభయ సభలను రేపటికి వాయిదా వేశారు. లోక్సభలో సభ మూడు సార్లు వాయిదా పడింది. కాంగ్రెస్, డిఎంకె, ఇతర ప్రతిపక్ష పార్టీలు ఒక ప్రముఖ వ్యాపార సంస్థపై లంచం ఆరోపణలతో సహా వివిధ అంశాలపై నిరసన ప్రదర్శన

చేశారు. కాగా, రాజ్యసభ లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య ఉద్రిక్తమైన వాగ్వివాదాలు జరిగాయి. దీంతో సభ మూడు సార్లు వాయిదా పడింది. కాంగ్రెస్ దేశ భద్రతను దెబ్బతీస్తోందని బిజెపి సభా నాయకుడు జేపీ నడ్డా ఆరోపించారు. అంతకుముందు, ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు , వివిధ అంశాలపై అధికార , ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీసులను చైర్మన్ తిరస్కరించారు.

NSD

**PM- PANIPAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు హర్యానా , పానిపట్ లో బీమా సఖి యోజనను ప్రారంభించారు. భారత జీవిత బీమా సంస్థ రూపొందించిన బీమా సఖి యోజనలో భాగంగా 10వ తరగతి పాసైన 18 నుంచి 70 సంవత్సరాల మహిళలను సాధికారులను చేసే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ ఇస్తూ మొదటి మూడు సంవత్సరాలు స్టైఫండ్ ను అందజేస్తారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ బీమా సఖీ లకు నియమాక పత్రాలను ప్రదానం చేశారు. పానిపట్ లోని మహరాణా ప్రతాప్ ఉద్యాన విశ్వ విద్యాలయం ప్రధాన క్యాంపస్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడూతూ... బీమా సఖి యోజనను ప్రారంభించడం ద్వారా దేశం మహిళా సాధికారత దిశగా మరొక అడుగు వేసిందని అన్నారు. మహిళలకు సాధికారత కల్పించేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. రానున్న మూడు సంవత్సరాలలో 2 లక్షల మంది మహిళలను బీమా సఖి యోజనలో నియమించాలన్న లక్ష్యంతో ఉన్నామని, మహిళలకు సాధికారత కల్పించడం, వారి క్షేమం కోసం 3.3 లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.

NSD

**PM-RAJASTHAN**

అంతకుముందు, రాజస్థాన్ రాజధాని జైపూర్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైసింగ్ రాజస్థాన్ భౌగోళిక పెట్టుబడి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ మాట్లాడుతూ... దేశం స్వావలంబన దిశగా అడుగులు వేస్తోందని, ఆత్మనిర్భర్ భారత్ ప్రపంచ వ్యాప్తమైందని, దాని ప్రభావం ప్రపంచంపై ఉంటుందని అన్నారు. ప్రపంచంలోని నిపుణులు, పెట్టుబడిదారులు భారత్ వైపు ఆసక్తిగా చూస్తున్నారని, సంస్కరణ, నిర్వహణ, రూపాంతరం అనే మంత్రాన్ని ప్రతి రంగంలో అనుసరించటం వల్ల ఈ అభివృద్ధి సాధ్యమైందని ప్రధానమంత్రి అన్నారు. మన దేశానికీ స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల్లో, భారత్ ప్రపంచంలో ఆర్థికాభివృద్ధి చెందిన దేశాలలో 11వ స్థానంలో ఉండేదని, గత పదేళ్ల కాలంలో అద్భుతమైన అభివృద్ధి సాధించి 5వ స్థానానికి చేరుకుందని చెప్పారు.

NSD

**PM-Ramakrishna Math**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహ్మదాబాద్ లో రామకృష్ణ మఠంలో నిర్వహించిన కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ... యువత పెద్ద సంఖ్యలో రాజకీయాలలోకి వచ్చి దేశ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని, దీని వల్ల 2047 నాటికీ దేశం అభివృద్ధి సాధించాలనే లక్ష్యాన్ని చేరుకోవచ్చని ప్రధానమంత్రి తెలిపారు. రాజకీయాలతో సహా వివిధ ఆర్థిక రంగాలలోకి ముందుకు రావటానికి యువతను సిద్ధం చేయాలన్నారు.

NSD

## BJP-CONGRES:

అమెరికా ఆధారిత జార్జ్ సోరోస్ ఫౌండేషన్ తో కాంగ్రెస్ నేతలకు ఉన్న సంబంధాలపై బిజెపి ఈరోజు విమర్శలు చేసింది. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధి సుధాన్షు త్రివేది న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... ఆసియా పసిఫిక్ లో ఫోరం ఆఫ్ డెమొక్రటిక్ లీడర్స్ అనే సంస్థ ఉందని, దానికి నలుగురు సహ అధ్యక్షులు ఉన్నారని తెలిపారు. వారిలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, రాజీవ్ గాంధి ఫౌండేషన్ చైర్ పర్సన్ సోనియా గాంధి ఒక సహాధ్యక్షురాలని అన్నారు.  ఏషియా పసిఫిక్ లోని ఫోరమ్ ఆఫ్ డెమొక్రటిక్ సంస్థకు జార్జ్ సోరోస్ ఫౌండేషన్

ఆర్థిక మద్దతు ఇచ్చిందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వాన్ని అస్థిర పరచడానికి ఒక బిలియన్ అమెరికా డాలర్లను పెట్టుబడి పెట్టినట్టు సోరోస్ బాహాటంగా తెలిపారని గుర్తు చేశారు.

**NSD**

**RBI-GOVERNOR**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన గవర్నర్‌గా రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. కొత్త గవర్నర్ నియామకానికి కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. డిసెంబర్ 11 నుంచి మూడేళ్ల కాలం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలోని రెవెన్యూ విభాగం కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

NSD

**PREZ-DAY:**

మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రేపు కొత్త ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసం గిస్తారు. మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న జరుపుకుంటారు. "మా హక్కులు , ఈనాటి మా భవిష్యత్తు అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. మానవ హక్కులు కేవలం ఆశావహమైనవి మాత్రమే కాకుండా మెరుగైన భవిష్యత్తును సృష్టించేందుకు వ్యక్తులు , సంఘాలను శక్తివంతం చేయడానికి ఒక ఆచరణాత్మక సాధనం గా ఉపయోగపడతాయని ఈ ఇతివృత్తం స్పష్టం చేస్తోంది.

**NSD**

**KIRTI VARDHAN DPI:**

గత 10 ఏళ్లలో 5 కోట్ల నకిలీ రేషన్ కార్డులు గుర్తించి, తొలగించినట్లు ప్రభుత్వం తెలియజేసింది. న్యూఢిల్లీలో డిజిటల్ మౌళిక సదుపాయాలు, డిజిటల్ అనుసంధానంపై మీడియాను ఉద్దేశించి, కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ మాట్లాడుతూ ... నాలుగు కోట్లకు పైగా నకిలీ వంట గ్యాస్ కనెక్షన్‌లను తొలగించామని తెలిపారు. దేశం ఏడు లక్షలకు పైగా నకిలీ

MGNREGA  జాబ్ కార్డులను కూడా రద్దు చేసినట్లు మంత్రి      వెల్లడించారు. ఉనికిలో లేని దాదాపు 30 లక్షల మంది   లబ్ధిదారులను మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలో గుర్తించి తొలగించామని, వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ లో ఉనికిలో లేని రెండు కోట్లకు పైగా లబ్ధిదారులను గుర్తించామని కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు.

**NSD**

**BJP RAJUASABHA LIST**

రాజ్యసభ ఉప ఎన్నికలకు బిజెపి ముగ్గురు అభ్యర్థులను ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్ కృష్ణయ్య, హర్యానా నుంచి రేఖా శర్మ, ఒడిషా నుంచి సుజీత్ కుమార్ లకు పార్టీ టికెట్లను ఇచ్చింది. గత నెల రాజ్యసభలో 6 స్థానాల కోసం ఎన్నికల కమీషన్ ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ కు 3 స్థానాలు, ఒడిషా, పశ్చిమ బెంగాల్, హర్యానాలకు ఒక్కొక్క స్థానం చొప్పున కేటాయించింది. ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 3వ తేదిన జారీ చేసింది. రేపటితో నామినేషన్ గడువు ముగుస్తుంది. ఎన్నికలు, కౌంటింగ్ రెండూ ఈనెల 20వ తేదిన జరుగుతాయి.

NSD

**LS – NABARD**

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కి నాబార్డ్, గిరిజన అభివృద్ధి నిధి ద్వారా ద్రవ్య సహాయం అందిస్తోందని, గడచిన 18 సంవత్సరాలలో 1,029 ప్రాజెక్టులను  మంజూరు చేసిందని ఆర్థిక మంత్రి నిర్మల సీతరామన్ ఈరోజు లోక్సభ లో లికితపూర్వక జవాబు ద్వార తెలియజేశారు. గిరిజన కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధీ అందించటం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యమని ఆమె అన్నారు. గిరిజన అభివృద్ధి నిధి పథకాన్ని 2005-06 లో ప్రారంభించినప్పటి నుంచి 6 లక్షల 29 వేల కుటుంబాలు లాభపడ్డయని మంత్రి తెలియజేశారు.

NSD

**LS- Employment Linked Incentive Scheme**

ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కింద అనుసంధానం చేయటానికి 500 కంపెనీలను గుర్తించామని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈరోజు లోక్సభలో తెలియచేసింది. గత మూడు సంవత్సరాలలో ఈ కంపెనీల సగటు కార్పొరేట్ సామాజిక బాధ్యత ఖర్చుల ఆధారంగా వీటిని గుర్తించామని, మొదటి దశలో 25 విభాగాల నుంచి ఈ కంపెనీలకు 1.27 లక్షల ఇంటర్న్ షిప్ అవకాశాలు అందజేస్తామని అన్నారు.

NSD

**STATUE:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు సందర్భంగా కొద్ది సేపటి క్రితం హైదరాబాద్ సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ సందర్భంగా భారీగా బాణసంచా , డ్రోన్ షో , సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగి స్తారు. ఈ సందర్భాన్ని గుర్తుండి పోయేలా చేసేందుకు సచివాలయం చుట్టూ జరిగే బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలతో పాటు లక్ష మంది కి పైగా మహిళా స్వయం సహాయక బృందాల ( ఎస్హెచ్జి) సభ్యులను సమీకరించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ మహోత్సవం కాంగ్రెస్ అధినేత్రి , ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఈరోజు ముగుస్తోంది.

**SDP**

**SANJIO::RZ EPP 09.12.2024**

**REV. EVE. PARL-ADJOURN**

Proceedings of both the Houses of Parliament were marred by multiple adjournments today over various issues. Treasury and opposition benches traded barbs over alleged bribery charges against a prominent Indian business group and alleged links of Congress leaders with a prominent US based foundation. Amid the on-going logjam, both Houses have been adjourned for the day.

In the Lok Sabha, the House witnessed three adjournments.